# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 67 EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 2 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 67, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 2 జూలై 2023 పేజీలు : 4 వెల : 5/-


## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి మొదలు కానున్నాయి. పార్లమెంటరీ కమిటీ క్యాబినెట్ కమిటీ ఈ సమావేశాల తేదీల్ని ఖరారు చేసింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో క్యాబినెట్ కమిటీ సమావేశం జరిగింది. పార్లమెంటరీ

మిగతా 2లో...

### సుప్రీంకోర్టులో

## కేజ్రీవాల్ వర్సెస్ కేంద్రం

### ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఆగని యుద్ధం



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

ఆప్, కేంద్రం మధ్య విభేదాలు ఇప్పట్లో సమసిపోయేలా లేవు. ఢిల్లీ పరిపాలనా వ్యవహారాల్లో కేంద్రం జోక్యం పెరుగుతోందని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది ఆప్. ఆ పార్టీకి అనుకూలంగానే ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అధికారుల తొలగింపు, బదిలీల విషయాల్లో లెఫ్ట్‌నెంట్ గవర్నర్ జోక్యం చేసుకోకూడదని తేల్చి చెప్పింది. అయినా కూడా కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసింది. అధికార బదిలీపై అధికారం తమకే ఉండేలా ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై ఆప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు చెప్పినా కేంద్రం పట్టించుకోడం లేదని మండి పడింది. కొద్ది రోజులుగా దీనిపై రెండు పార్టీల నేతల మధ్య వాగ్వాదం నడుస్తోంది.
అయితే...ఆప్ మళ్లీ న్యాయపోరాటానికి

మిగతా 2లో...

# ఊపందుకున్న.. తెలంగాణ రాజకీయం..!



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

- బీఆర్ఎస్ ట్రిపుల్ టైమ్ విక్టరీ కోసం ప్రయత్నాలు
- బీజేపీలో సంస్థాగత నియామకాలుంటాయని ప్రచారం
- 12న ప్రధాన మంత్రి మోదీ పర్యటించే అవకాశాలు
- కాంగ్రెస్ పార్టీలో కర్నాటక విజయమిచ్చిన ఉత్సాహం

పలువురు రీఫండ్ పొందినట్లుగా వెలుగులోకి తెచ్చారు ఐటీ అధికారులు. ఈ స్కామ్‌లో చార్టెడ్ అకౌంటెంట్లు కీలకంగా వ్యవహరించారని ఐటీ శాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు భారీగా లబ్ధి పొందినట్లు అనుమానిస్తున్నారు.ఇంకా వందల మందిని ఐటీ ఆఫీస్‌కి పిలిచి మరీ విచారించారు అధికారులు. హైదరాబాద్‌లో 8 ప్రాంతాలతోపాటు.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, అమలాపురం, తిరుపతి, గుంటూరు ప్రాంతాల్లో సోదాలు చేశారు. ట్యాక్స్ రీఫండ్ పేరుతో కోట్లలో స్వాహా చేసినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. ఆదాయపు పన్ను శాఖలో భారీగా నిధులు స్వాహా చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఐటీ అధికారులు. సోదాలు పూర్తయితే ఎక్కడెక్కడ.. ఎవరెవరు.. ఎంతెంత మేర కుంభకోణం చేశారో తెలియనుంది.
తెలంగాణ రాజకీయం రోజురోజూ మారిపోతోంది. వరుస సభలతో ముఖ్యమంత్రి కేసీఆర్ .. బీఆర్ఎస్ ట్రిపుల్ టైమ్ విక్టరీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఓవైపు కేటీ రామారావు, ఇంకోవైపు హరీశ్ రావు జిల్లాల పర్యటనల వేగం పెంచారు. మిగిలిన మంత్రులు అడపాదడపా అప్పియరెన్స్ మినహా పెద్దగా యాక్టివిటీ లేకుండానే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో

మిగతా 2లో...

### ఈటలకు

## వై-ప్లస్ కేటగిరీ భద్రత

### తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తన హత్యకు కుట్ర చేస్తున్నారని ఈటల రాజేందర్ ఆయన సతీమణి జమున ఆరోపణలు చేసిన నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు వై-ప్లస్ భద్రత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఈటలకు వై-ప్లస్ కేటగిరీ భద్రత ఉంటుంది.ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ముప్పు ఉన్నట్లు తెలంగాణ

మిగతా 2లో...

## పొంగులేటీ, పువ్వాడ మధ్య పొలిటికల్ వార్

ఖమ్మం- ప్రభాత సూర్యుడు




ఖమ్మం వేదికగా జూలై 2న జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం పార్టీలోకి చేరనున్నారు. రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే సభ జరగడానికి గంటలు మిగిలిన తరుణంలో ఖమ్మంలో రాజకీయ సెగలు మొదలయ్యాయి. స్థానిక లీడర్లు అయిన పొంగులేటి-మంత్రి అజయ్ వర్గాల మధ్య వాతావారణం హీటెక్కుతోంది. ఒకరిపై మరొకరు 'సై అంటే సైసై' అంటున్నారు. అక్కడితో ఆగక లేఖాస్త్రాలు, పోస్టర్లతో పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు.ఇదిలా కొనసాగుతుండగానే పొంగులేటి అనుచరులైన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, చీకటి కార్తిక్‌లకు మంత్రి అజయ్ వర్గం వార్నింగ్ ఇచ్చారు. 'మంత్రిపై చిల్లర కామెంట్లు చేసినవాళ్లు క్షమాపణ చెప్పాలని, కాళ్లపై పడి క్షమాపణలు చెప్పాలని లేదంటే శవాలు కూడా దొరకవంటూ' వార్నింగ్ ఇచ్చారు.కాగా, తన అనుచరులకు వస్తున్న వార్నింగ్‌లపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. 'నా అనుచరులను చంపుతామని బెదిరిస్తున్నారు. వార్నింగులకు భయపడేది లేదు. వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారు' అని పొంగులేటి పేర్కొన్నారు. ఇక ఖమ్మం వేదికగా జరగబోయే కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. పొంగులేటి

మిగతా 2లో...

### పాపం భట్టి...

## అనుకున్నదొకటి... అయినోదక్కటి

ఖమ్మం- ప్రభాత సూర్యుడు



తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నేత మల్లు భట్టి విక్ర మార్క గత 107 రోజులుగా పాద యాత్ర చేస్తు న్నారు. వేసవిలో తీవ్రమైన వేడి పరిస్థితులు ఉన్న ప్పటికీ, అతను పట్టుదలతో, మండుతున్న వేడి కారణంగా అనేక సార్లు అస్వస్థతకు గురైన తన పాద యాత్రను కొనసాగించారు. ఆయన పాదయాత్ర మూడు రోజుల్లో జూలై 2న ముగియ నుంది. భట్టి పాదయాత్రకు ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోంది. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతా 2లో...

### ఎన్నికల ప్రచారం

## ప్రారంభించనున్న రాహుల్



ఖమ్మం- ప్రభాత సూర్యుడు

ఖమ్మంలో ఆదివారం జరిగే తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అయన అనుచరగణం చేరిక, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు రెండిటికి కలిపి సంయుక్తంగా నిర్వహిస్తున్న సభ కావడంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గతంలో ఎన్నడూ ఎవరూ నిర్వహించనంత భారీగా ఈ సభను నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఖమ్మం సభా వేదిక నుంచే రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికల కోసం సమర శంఖం పూరించనున్నారనే ప్రచారం సాగుతోంది. అందుకే సభకు జనసమీకరణ, ఇతర ఏర్పాట్లపై

మిగతా 2లో...

## అభ్యర్థులను ప్రకటిస్తున్న కేటీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



గులాబీ పార్టీలో అప్పుడే ఎన్నికల వేడి మొదలైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఆయా జిల్లాలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు, పార్టీ కేడర్‌పై దృష్టి సారించారు. ఎమ్మెల్యేల పనితీరు బాగుంటే మళ్లీ టిక్కెట్, లేదంటే మరొకరికి ఆ ఛాన్స్ ఇస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ తానూ పాల్గొనబోయే సభలోనే ప్రజల సమక్షంలో క్లారిటీ ఇచ్చేస్తున్నారు. గురువారం నల్లగొండ జిల్లా తుంగతుర్తి పర్యటనకు వెళ్లిన మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని సభావేదికపైనే ప్రకటించారు. అంతే కాదు.. గాదరి కిషోర్‌ను 40వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు కేటీఆర్. అయితే ఎమ్మెల్యే టిక్కెట్లు ఎవరికి ఇవ్వాలి..? సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి కేటీఆర్ ఈ విషయంపై ఇప్పటికే ఓ సర్వే నిర్వహించినట్లు తెలుస్తోంది. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని డిసైడైనట్లు సమాచారం. అభ్యర్థుల ఎంపికపై పక్కా క్లారిటీతో ఉండటంతో మంత్రి కేటీఆర్ తన పర్యటనలో అభ్యర్థులను ముందే ప్రకటిస్తున్నారు. అయితే ఎమ్మెల్యేల పనితీరు బాగలేదని తెలిస్తే, ఆ విషయాన్ని అక్కడే చెప్పేస్తున్నట్లు తెలుస్తోంది. నిన్న మహబూబాబాద్ పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇది టిక్కెట్ నిరాకరణకు సంకేతమంటూ నియోజకవర్గంలో ఇదే

మిగతా 2లో...

### తెలుగు రాష్ట్రాల్లో

## రీ ఫండ్ స్కామ్




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఏపీ, తెలంగాణలో 16 ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటీ సోదాలు నిర్వహించడం కలకలం రేపింది. ఆదాయపు పన్ను శాఖలో రూ.500 కోట్లకు పై మొత్తంలో రీఫండ్ కుంభకోణం జరిగిందని గుర్తిం చిన అధికారులు.. ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. తప్పుడు ధృవీ కరణ పత్రాలతో ఐటీశాఖ నుంచి

మిగతా 2లో...

# 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)
వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అధికారికంగా ట్వీట్ చేశారు. "పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి మొదలవుతాయి. ఆగస్టు 11వ తేదీ వరకూ కొనసాగుతాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్షాలు సభ సజావుగా సాగేలా చూస్తారని ఆశిస్తున్నాను. ఫలవంతమైన చర్చలు జరపాలని కోరుకుంటున్నాను"యూనిఫామ్ సివిల్ కోడ్ (జఅఅ) బిల్‌ని ఈ వర్షాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో ప్రవేశపెడతారని తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. జులైలో వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. అప్పుడే దీనిపై కేంద్రం తుది నిర్ణయం తీసుకుంటుందని సమాచారం. కేబినెట్ కమిటీ మీటింగ్‌లో డిసైడ్ చేస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం...యూనిఫామ్ సివిల్ కోడ్ ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపనుంది. దీనిపై అందరి అభిప్రాయాలూ తెలుసుకుంటుంది. ఆ తరవాతే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. యునిఫామ్ సివిల్ కోడ్ (జఅఅ)పై కేంద్రం స్పీడ్ పెంచిన నేపథ్యంలో కాంగ్రెస్ కూడా కసరత్తులు మొదలు పెట్టింది. వర్షాకాలం సమావేశాల్లో ఈ బిల్‌ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. అంతకు ముందు పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి దీనిపై డిస్కస్ చేయనుంది. అయితే...అటు కాంగ్రెస్ మాత్రం ఈ కోడ్‌ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సోనియా గాంధీ కీలక నేతలతో ఇప్పటికే చర్చించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్లమెంటరీ కమిటీ మరో కీలక భేటీ నిర్వహించనున్నారు సోనియా గాంధీ.పార్లమెంట్‌లో ప్రస్తావించిన అంశాలపై చర్చించడంతో పాటు యునిఫామ్ సివిల్ కోడ్ బిల్ ప్రవేశపెడితే ఏం చేయాలన్నదీ డిస్కస్ చేయనున్నారు కాంగ్రెస్ నేతలు. జులై 3వ తేదీన ప్రత్యేకంగా యూసీసీ గురించే చర్చించేందుకు మరోసారి సమావేశం అవనున్నారు.నేరుగా సోనియా గాంధీ రంగంలోకి దిగడం వల్ల జఅఅని ఆ పార్టీ చాలా సీరియస్‌గా తీసుకుంటోందని అర్థమవుతోంది. ఇది కేవలం మైనార్టీలను అణిచివేసేందుకే అని ప్రచారం చేసి ఎంతో కొంత బీజేపీకి డ్యామేజ్ చేయాలని భావిస్తోంది. ఇప్పటికే పలు విపక్షాలూ వ్యతిరేకిస్తున్నాయి. ఇటీవల రాహుల్ గాంధీపై అనర్హతా వేటు వేయడం అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చింది.

# సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ వర్సెస్ కేంద్రం

## ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఆగని యుద్ధం

(మొదటిపేజీ తరువాయి)
సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. ఆ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని వాదిస్తోంది. ఆ ఆర్డినెన్స్‌ని వెంటనే నిషేధించాలని సుప్రీంకోర్టుని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఆర్డినెన్స్ ప్రకారం...కేంద్ర ప్రభుత్వం నేషనల్ కాపిటల్ పబ్లిక్ సర్వీస్ ఆథారిటీని ఏర్పాటు చేయనుంది. గ్రూప్–ం అధికారుల బదిలీకి ఇది వీలు కల్పిస్తుంది. అంతే కాదు. ఎవరైనా తప్పు చేస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోడానికీ అవకాశముంటుంది. దీనిపైనే కేజ్రీవాల్ సర్కార్ పోరాటం చేస్తోంది. తమకు అనుకూలంగా ఉన్న వారికే పదవులు అప్పగించేలా కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది. ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఇటీవలే సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభుత్వ అధికారాలకు లోబడి పని చేయాలని తేల్చి చెప్పింది. ఢిల్లీ ప్రభుత్వానికి అధికారాలు లేవన్న గత తీర్పుని ధర్మాసనం తోసి పుచ్చింది. ఎన్నికైన ప్రభుత్వానికే అధికారాలు ఉండాలని వెల్లడించింది. శాసన, కార్యనిర్వాహక అధికారాలు ప్రభుత్వానికే ఉంటాయని స్పష్టం చేసింది. అయితే..పబ్లిక్ ఆర్డర్, పోలీస్, ల్యాండ్ వ్యవహారాల్లో మాత్రం ప్రభుత్వ అధికారాలకు కట్టుబడి ఉండాలన్న నిబంధన వర్తించదని తెలిపింది. మిగతా అన్ని వ్యవహారాల్లోనూ ఢిల్లీ ప్రభుత్వం చెప్పినట్టే నడుచుకోవాలని లెఫ్టినెంట్ గవర్నర్‌కు తేల్చి చెప్పింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. అయితే...2019లో కింది కోర్టు కీలక తీర్పునిచ్చింది. ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని వ్యవహారాలపై అధికారాలు ఉండవని తేల్చి చెప్పింది. ఈ కోర్టు తీర్పుని సుప్రీంకోర్టు తోసి పుచ్చింది. ఆర్టికల్ 239ఏఏ ప్రకారం ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని అధికారాలు ఉంటాయని తెలిపింది. అయితే...ఈ ఆర్టికల్ పోలీస్, లా అండ్ ఆర్డర్ విషయంలో మాత్రం వర్తించదని వివరించింది. ఔఉఆకి సంబంధించి అధికారాలను ఎన్నికైన ప్రభుత్వానికే బదిలీ చేయాలని తెలిపింది. తీర్పుని రివ్యూ చేయాలంటూ కేంద్రం..సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. నేషనల్ కాపిటల్ పబ్లిక్ సర్వీస్ ఆథారిటీ ఏర్పాటు చేయనుంది. అయితే...ఢిల్లీలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, నియామకాలపై ఈ అథారిటీకి అధికారం ఉంటుంది. గ్రూప్ ఏ ఆఫీసర్లను బదిలీ చేసేందుకు వీలవుతుంది. అయితే..సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం...అధికారుల బదిలీ ప్రభుత్వం అధ 16?నంలోనే ఉంటుంది. అందుకే..దీనిపై రివ్యూ కోరింది కేంద్ర ప్రభుత్వం.

# ఈటలకు వై-ప్లస్ కేటగిరీ భద్రత

(మొదటిపేజీ తరువాయి)
ప్రభుత్వం నిర్ధారించిన విషయం తెలిసిందే. హుజురాబాద్‌తో పాటు జిల్లాల పర్యటనల్లో అనుమానాస్పద కార్లు తిరుగుతున్నాయని ఈటల వెల్లడించారు. ఈటల మీడియాకు వెల్లడించిన వెంటనే మంత్రి కేటీఆర్ స్పందించారు. స్వయంగా చొరవ తీసుకొని డీజీపీకి ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈటలను కలిసి వివరాలను సేకరించినట్లు మేడ్చల్ డీసీపీ సందీప్ రావు తెలిపారు. ఈటెల భద్రతపై సీల్డ్ కవర్లో డీజీపీకి రిపోర్ట్ అందజేసినట్లు డీసీపీ పేర్కొన్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం వై ప్లస్ భద్రత కల్పించింది.

# ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న రాహుల్

(మొదటిపేజీ తరువాయి)
ఖమ్మంలో సన్నాహక సమావేశం నిర్వహించింది. అయితే ఖమ్మం కాంగ్రెస్ సభకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి రెండు కళ్ళు .. తమ మూడో కన్ను శ్రీనివాస రెడ్డి అని రేవంత్ అన్నారు. శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని, అలానే శ్రీనివాస్‌రెడ్డి తలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీనీ పాతాళానికి తొక్కుతారన్నారు. సభ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టీసీ బస్సులను ఇచ్చినా ఇవ్వకున్నా సొంత వాహనాల్లో సభకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మరోవైపు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై మంత్రి హరీష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు పొంగులేటిని ఆర్థిక ఉగ్రవాదిగా పోల్చిన భట్టి విక్రమార్కకు నేడు ఎలా ముద్దయ్యాడని ప్రశ్నించారాయన. శకుని పాత్ర పోషించిన వాళ్లంతా వెళ్లిపోవడం మంచిదే అయ్యిందన్నారు. ఖమ్మంలో గత ఎన్నికల్లో ఒకటి గెలిచి తొమ్మిది ఓడిపోయాం..ఇప్పుడు 9 గెలిచి, ఒకటి ఓడిపోతామని జోస్యం చెప్పారు హరీష్‌రావు.కాగా, ఖమ్మం సభా వేదిక నుంచి ఎన్నికల హామీలను రాహుల్ గాంధీ ప్రస్తావిస్తారని తెలుస్తోంది. అందుకే సభకు జన సమీకరణపై నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు భేటీ అయ్యి, సభ ఏర్పాట్లపై చర్చించారు. మొత్తంగా షెడ్యూల్‌కి ముందే ఎన్నికలకు రెఢీ అవుతోంది కాంగ్రెస్. ఖమ్మం సభ ద్వారా ఎన్నికల కౌంట్ డౌన్ మొదలు పెట్టనుంది.

# తెలుగు రాష్ట్రాల్లో రీ ఫండ్ స్కామ్

(మొదటిపేజీ తరువాయి)
పలువురు రీఫండ్ పొందినట్లుగా వెలుగులోకి తెచ్చారు ఐటీ అధికారులు. ఈ స్కామ్‌లో చార్టెడ్ అకౌంటెంట్లు కీలకంగా వ్యవహరించారని ఐటీ శాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు భారీగా లబ్ధి పొందినట్లు అనుమానిస్తున్నారు.ఇంకా వందల మందిని ఐటీ ఆఫీస్‌కి పిలిచి మరీ విచారించారు అధికారులు. హైదరాబాద్‌లో 8 ప్రాంతాలతోపాటు.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, అమలాపురం, తిరుపతి, గుంటూరు ప్రాంతాల్లో సోదాలు చేశారు. ట్యాక్స్ రీఫండ్ పేరుతో కోట్లలో స్వాహా చేసినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. ఆదాయపు పన్ను శాఖలో భారీగా నిధులు స్వాహా చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఐటీ అధికారులు. సోదాలు పూర్తయితే ఎక్కడెక్కడ.. ఎవరెవరు.. ఎంతెంత మేర కుంభకోణం చేశారో తెలియనుంది.

# పొంగులేటీ పువ్వాడ మధ్య పొలిటికల్ వార్

(మొదటిపేజీ తరువాయి)
శ్రీనివాసరావు, జూపల్లి క?ష్ణారావు, వారివారి అనుచరులు అంతా.. రాహుల్ సమక్షంలో ఖమ్మం ప్రజల ముందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు.పెద్ద ఎత్తున రాజీనామాలుఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున రాజీనామా బాట పట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కనకయ్యతో పాటు ఆయన అనుచరులు, ఇల్లందు నియోజకవర్గవ్యాప్తంగా పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. మొత్తం 56 మంది సర్పంచ్‌లు, 26 మంది ఎంపీటీసీలు కారు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. వీరంతా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆదివారం ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి వెంట చాలామంది వెళ్లే అవకాశం కనిపిస్తోంది. జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సీనియర్ నేత, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం వెంకట్రావ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ వెంట ఉన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా పొంగులేటి వెంట వెళ్తారని ప్రచారం జరుగుతోంది. వీరందర్నీ ఇంకా బీఆర్ఎస్ సస్పెండ్ చేయలేదు. వారే రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని నియోజకవర్గాలకు తన తరపున అభ్యర్థుల్ని కూడా ఖరారు చేశారు. తాను ఏ పార్టీలోకి వెళ్లినా వారందరికీ టికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చా?. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ చేరడంతో రెండు నియోజకవర్గాలు తప్ప..అన్ని నియోజకవర్గాల బాధ్యతలూ ఆయనకే ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో చేరికలు భారీగా ఉండటం రాజకీయవర్గాలు సహజ పరిణామంగా చెబుతున్నాయి. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అచ్చంపేట, గద్వాల, నాగర్? కర్నూల్, అలంపూర్, వనపర్తి, కొల్లాపూర్, మక్తల్ నియోజక వర్గాల్లో సొంత వర్గం ఉంది. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్? తరఫున కొల్లాపూర్ లో పోటీ చేసిన జూపల్లి.. కాంగ్రెస్? అభ్యర్థి బీరం హర్ష వర్ధన్ ?రెడ్డి చేతిలో ఓడిపోయారు. హర్ష వర్ధన్?రెడ్డి గెలిచిన తర్వాత బీఆర్ఎస్?లో చేర్చుకోవడంలోనూ వీరిద్దరూ కీ రోల్? పోషించారన్న టాక్? ఉంది. జూపల్లి సస్పెన్షన్?కు గురి కావడంతో ఉమ్మడి జిల్లాలోని అసమ్మతి నేతలు ఆయనతో టచ్?లోకి వచ్చినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్?కు రాజీనామా చేసిన వనపర్తి జడ్పీ చైర్?పర్సన్? లోక్?నాథ్? రెడ్డి, పెద్దమందడి మేఘారెడ్డి, వనపర్తి కిచ్చా రెడ్డితో జూపల్లి అనుచరులు మాట్లాడారని, తమతో కలిసి కాంగ్రెస్ లో చేరనున్నట్లుగా తెలుస్తోంది.

## పాపం భట్టి... అనుకున్నదొకటి... అయినొదక్కటి

(మొదటిపేజీ తరువాయి)
తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర స్థాయిలో ప్రముఖ నాయకుడిగా, ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆయనను నిలబెట్టడానికి ఇది సహాయపడనుంది. గతంలో ఖమ్మం జిల్లాకే పరిమితమైన నేతగా కనిపించిన భట్టి కాంగ్రెస్‌లో ఆయన పాదయాత్రతో రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారు. ంశ్రీబనీ ఖీవజీట – జితేందర్ రెడ్డి 'ట్రీట్‌మెంట్' ట్వీట్.. అంతర్గతపోరుకు ఆజ్యం దాదాపు 110 రోజుల పాటు ఎండవేడిమిలో కష్టపడి, జులై 2న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సమక్షంలో ఖమ్మంలో భారీ బహిరంగ సభతో తన పాదయాత్రను ముగించాలని భట్టి ప్లాన్ చేసుకున్నారు. సభకు "తెలంగాణ ప్రజా గర్జన" (తెలంగాణ ప్రజల గర్జన) అని పేరు పెట్టారు. అయితే ఈ ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ సీఎం కావాలని ఆకాంక్షిస్తున్న టీపీసీసీ చీఫ్ ఏ రేవంత్ రెడ్డి.. భట్టి పాదయాత్రను దెబ్బతీసేందుకు కుట్ర చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ దశలో రేవంత్ జోక్యం చేసుకుని జులై 2న ఖమ్మంలో జరిగిన రాహుల్ గాంధీ బహిరంగ సభలో బీఆర్ఎస్ (బహుజన రాజ్య సంఘర్షణ వేదిక)కు చెందిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు స్థానిక బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్‌లో చేరేలా ఒప్పించారు.జులై 2న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక కార్యక్రమంలో పాల్గొనేందుకు రేవంత్ రాహుల్ గాంధీని ఒప్పించారు. ఫలితంగా, భట్టి పాదయాత్ర ముగింపు కార్యక్రమం "బీఆర్ఎస్ చేరికల కార్యక్రమం"గా రూపాంతరం చెందింది. బీఆర్ఎస్ చేరికల పేరుతో రేవంత్.. పాదయాత్రను చులకన చేయడంపై భట్టి తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కాంగ్రెస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తన సీఎం అయ్యే అవకాశాలను దెబ్బతీయడానికి, తానే ఏకైక సీఎం అభ్యర్థిగా చూపించుకోవడానికి రేవంత్ చేసిన కుట్రగా భట్టి ఈ మొత్తం ఎపిసోడ్‌ని గ్రహించారు.

# ఊపందుకున్న తెలంగాణ రాజకీయం..!

(మొదటిపేజీ తరువాయి)
పార్టీలో వుందామా .. జంపవుదామా అని చూస్తున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎంపీ రాజగోపాల్ రెడ్డిలను ఢిల్లీకి పిలిపించుకుని మాట్లాడిన అమిత్ షా, నడ్డా.. తదుపరి కార్యాచరణకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీకి పిలిచి మరీ మాట్లాడారు. ఇంకోవైపు కేంద్రమంత్రిగా వున్న జి.కిషన్ రెడ్డి కూడా ఎన్నికల ఎజెండాతో అమిత్ షాని కలిసారు. దీనికి కొనసాగింపుగా తెలంగాణ బీజేపీలో సంస్థాగత నియామకాలుంటాయని ప్రచారం జరుగుతోంది. జులై 8న గానీ, జులై 12నగానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో మూడోసారి విజయం కేక్ వాక్ అని భావిస్తున్న గులాబీ దళపతి, సీఎం కేసీఆర్? తెలంగాణలో సభలు నిర్వహిస్తూనే పొరుగు రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీని విస్తరించే యత్నాలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా రెండ్రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటించి వచ్చారు. రాజు వెడలె రభసకు అన్నట్లుగా ఆరు వందల వాహనాల కాన్వాయ్‌తో కేసీఆర్ మహారాష్ట్రలోని తుల్జాపూర్, పండరీపూర్‌లకు వెళ్ళి వచ్చారు. అయితే, రెండ్రోజుల పాటు అక్కడ వున్నా పార్టీలో చేరికలకు సంబంధించిన ఒక్కటే సమావేశం జరగింది. మిగిలినదంతా టెంపుల్ టూరిజంలాగే జరిగింది. తుల్జాపూర్‌లో శక్తిపీఠం భవానీ మాత సందర్శనం, పండరీపూర్ విఠలేశ్వరుని దర్శనం చేసుకుని వచ్చారు. అయితే కేసీఆర్ మహారాష్ట్ర టూర్ గురించి చెప్పాలంటే ఆయన భారీ కాన్వాయ్ ప్రధాన చర్చనీయాంశం. తనతోపాటు 12 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అలా భారీ బ?ందంతో ఆయన'మహా'పర్యటన సాగింది. ప్రస్తుతం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు కేసీఆర్ రెడీ అవుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్ రావు జిల్లాల పర్యటనల వేగం పెంచారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు, ఆరోపణల జోరు పెంచారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కర్నాటక విజయమిచ్చిన ఉత్సాహం ఇంకా కొనసాగుతోంది. టీపీసీసీ రేవంత రెడ్డి తన పనితీరును మార్చుకోవడం, అధిష్టానం సైతం తెలంగాణ విషయంలో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటూ వుండడంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి బ్రేక్ వేయగలిగేది కాంగ్రెస్ పార్టీనే అన్న మెసెజ్ పంపగలుగుతున్నారు. రెండ్రోజుల పాటు ఢిల్లీ కేంద్రంగా టీ.కాంగ్రెస్ వ్యవహారాలు జోరుగా సాగాయి. అంతిమంగా జులై 2న ఖమ్మంలో సభ నిర్వహించాలని నిర్ణయించారు. అదే సభలో తన సత్తా చాటడం ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయించారు. సుదీర్ఘంగా సాగుతున్న పాదయాత్రకు ముగింపుగా సభకు ప్లాన్ చేశారు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. ఖమ్మం టౌను శివార్లలో వంద ఎకరాల్లో సభ నిర్వహణ ఏర్పాట్లు ఆల్ రెడీ మొదలయ్యాయి. జూన్ నెలలోనే ప్రియాంకనో, రాహుల్ గాంధీనో వస్తారనుకున్నా అది కాస్తా జులై రెండుకు వాయిదా పడింది. సభల నిర్వహణ ఏర్పాట్లతోపాటు మాటల్లోను దూకుడు పెంచారు కాంగ్రెస్ నేతలు. కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత అరెస్టులో జాప్యమెందుకంటూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహనను తెరమీదికి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. ఖమ్మం సభ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జులై నెలాఖరునాటికే సగం అసెంబ్లీ సీట్ల అభ్యర్థులను ఖరారు చేసి, వారిని గ్రౌండ్ స్థాయిలో వర్క్ చేసుకోమని చెప్పాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రయోగం సత్ఫలితాలని ఇస్తుందా లేక పార్టీలో అసంతృప్తుల సంఖ్యను పెంచి కొత్త తలనొప్పులు తెస్తుందా అన్ని వేచి చూడాలి.కర్నాటక ఎన్నికల తర్వాత చతికిల పడిన తెలంగాణ బీజేపీ నేతల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు పార్టీ హైకమాండ్ సమాలోచనలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ముందుగా ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను ఢిల్లీకి పిలిచి చర్చలు జరిపారు అమిత్ షా, జేపీ నడ్డా. ఆ తర్వాత రెండ్రోజులకే టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ని, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డిలను పిలిచి మాట్లాడారు వారిద్దరు. ఈక్రమంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని మారుస్తారంటూ మీడియాకు లీకులొచ్చాయి. సంజయ్ కుమార్‌ని కేంద్ర మంత్రిని చేసి, కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలిస్తారన్నది ఆ లీకుల సారాంశం. అయితే ఈ ప్రచారాన్ని సంజయ్, కిషన్ రెడ్డిలతోపాటు తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ ఛుగ్ ఖండించారు. తెలంగాణ నాయకులతో జరిపిన చర్చల సారాంశాన్ని అమిత్ షా ప్రధాని నరేంద్ర మోదీకి వివరించిన దరిమిలా త్వరలో కొన్ని నియామకాలు వుండవచ్చని తెలుస్తోంది. తాజాగా హైదరాబాద్ రింగు రోడ్డు చుట్టూ ఓ రైల్వే ప్రాజెక్టు, కాజీపేటలో రైల్వే వ్యాగన్ల తయారీ కేంద్రం, వర్క్‌షాపు, హైదరాబాద్ నుంచి యాదాద్రి దాకా ఎంఎంటీఎస్ పొడిగింపు, కరీంనగర్–హసన్ పర్తి మధ్య రైల్వే లైను సర్వే వంటి కీలకాంశాలపై కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జులై 8న గానీ, జులై 12న గానీ మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్నట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది. కాజీపేటలో వ్యాగన్ల తయారీ ప్యాక్టరీతోపాటు వర్క్‌షాపులకు మోదీ శంకుస్థాపన చేస్తారని చెబుతున్నారు.

## సంపాదకీయం

# కరోనా వైరస్ జీవాయుధమే

ప్రపంచమంతా కరోనా వైరస్ ధాటికి అల్లాడిపోడానికి కారణం చైనానే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికీ కరోనా పేరు చెబితే వణికిపోతున్నారు ప్రజలు. కానీ.. ఇది సహజంగా పుట్టిందా ? లేక కావాలని తయారు చేసి బయటికి పంపారా ? అన్న సందేహాలు ఇంకా నివృత్తి కాలేదు. కొందరు సహజంగా వచ్చిందంటే.. కొందరు మాత్రం మానవ సృష్టి అంటున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి వుహాన్ శాస్త్రవేత్త కరోనా పుట్టుకపై చెప్పిన విషయాలు సంచలనంగా మారాయి. గబ్బిలాల నుంచి వచ్చిందని కొందరు.. కాదు కాదు.. చైనాలోని వూహాన్ ల్యాబ్ నుంచే వచ్చిందని మరికొందరు వాదిస్తుంటారు. అమెరికా మాత్రం రెండో వాదనకే కట్టుబడి ఉంది. ఆ క్రమంలో.. అమెరికాకు చెందిన ఎనర్జీ డిపార్టైమంట్ ఓ రిపోర్టులో... వైరస్ వచ్చింది చైనా లోని ల్యాబ్ లీక్ ఐందని రాసుకొచ్చింది. కరోనా వైరస్ వుహాన్ ల్యాబ్ లోనే పురుడు పోసుకుందని వైరాలజీ ఇనిస్టిట్యూట్ పరిశోధకుడు చావోషావ్ వెల్లడించాడు. ఇంటర్నేషనల్ ప్రెస్ అసోసియేషన్ సభ్యురాలు, హక్కుల కార్యకర్త జెన్నిఫర్ ఝెంగ్‌కు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చావోషావ్ ఈ విషయాన్ని చెప్పాడు. తమ పై అధికారి ఒకరు తమకు నాలుగు రకాల కరోనా వైరస్ లను ఇచ్చి వాటిలో అత్యంత వేగంగా వ్యాప్తి చెందే దానిని గుర్తించాలని ఆదేశి ంచారని తెలి పాడు. 2019లో వుహాన్‌లో జరిగిన మిలిటరీ వరల్డ్ గేమ్స్ సమయంలో తమ సహచరులు చాలామంది అదృశ్యమయ్యారన్న షావో.. క్రీడాకారులు బస చేసిన హోటళ్లలో వారి ఆరోగ్యం, అక్కడి పరిశుభ్రతను చెక్ చేసేందుకు వారిని పంపినట్లుగా తర్వాత తెలిసిందన్నారు. కరోనా వైరస్ జీవాయుధమని, దానిని ఉద్దేశపూర్వకంగానే సృష్టించినట్లు తేల్చేశారు.


ఆ ప్రాంతంపై ఏమన్నారంటే.. నిజానికి మిలిటరీ వరల్డ్ గేమ్స్ సమయంలో చెకింగ్ కు వెళ్లేందుకు వైద్యులు సరిపోతారు. కానీ.. వైరాలజిస్టులను పంపినపుడే తనకు అనుమానం వచ్చిందన్నారు. వైరస్ ను వ్యాప్తి చేసేందుకే పంపి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత ఏడాది జింగ్‌జియాంగ్‌లోని రీ ఎడ్యుకేషన్ శిబిరాల్లో ఉన్న వుయిగర్ల ఆరోగ్యాన్ని పరీక్షించాలంటూ వైరాలజిస్టులను పంపడంతో తన అనుమానం మరింత బలపడిందన్నారు. వైరస్ ను వ్యాపింపజేయడం లేదా మానవులపై వైరస్ ఎలా పనిచేస్తుందో తెలుసుకునేందుకే పంపి ఉంటారని షావో అభిప్రాయపడ్డారు. షావో చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయిఏప్రిల్ 2020లో షావోను అధికారులు జింజియాంగ్ పంపి అక్కడి రీ-ఎడ్యుకేషన్ శిబిరాలలో ఉన్న వుయిగర్ల(ముస్లింలలో ఒక వర్గం) ఆరోగ్యాన్ని పరీక్షించాలని కోరారు. వైరస్‌ను తనతో వ్యాపింపజేయడమో లేదంటే మానవులపై వైరస్ ఎలా పనిచేస్తున్నదో తెలుసుకునేందుకో తనను అక్కడికి పంపి ఉంటారని షావో వివరించారు. మరో వైపు రోనా ఇన్ఫెక్షన్ కు బ్లడ్ గ్రూపులు కూడా కారణమవుతాయని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. కొవిడ్-19కి కారణమయ్యే సార్స్-కోవ్-2 అనే వైరస్ వల్ల పలు బ్లడ్ గ్రూప్ ఉన్న వారికి అధిక ఇన్ఫెక్షన్ వ్యాపించే అవకాశం ఉందని తెలిపింది. ఏ బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులకు కరోనా వైరస్ సోకే ఛాన్స్ ఎక్కువని తేల్చింది.

ఓ బ్లడ్ గ్రూపు ఉన్నవారికి ఈ ప్రమాదం కొంత తక్కువేనని ప్రకటించింది. వైరస్ నివారణలో భాగంగా చైనా కరోనా బాధితుల శరీరంలో చోటుచేసుకున్న ప్రతి అంశాన్ని అధ్యయనం నిశితంగా పరిశీలించింది. ఈ సందర్భంగా ఉహాన్, షెంజహెన్ నగరాల్లో చికిత్స పొందుతున్న 2000 మంది కరోనా బాధితుల రక్త నమూనాలు సేకరించింది. వాటితోపాటు ఆయా నగరాల్లో వైరస్ సోకకుండా ఆరోగ్యం ఉన్న వ్యక్తుల రక్త నమూనాలను కూడా తీసుకుంది. ఈ సందర్భంగా 'ఓ' గ్రూప్ వ్యక్తులు కరోనా వైరస్‌ను ఎదుర్కోగలుగుతున్నారని తెలుసుకున్నారు. 'ఏ' బ్లడ్ గ్రూప్ కలిగిన వ్యక్తుల్లో కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. తమకు వచ్చిన బాధితుల్లో ఎక్కువ మంది 'ఏ' బ్లడ్ గ్రూప్ కలిగినవాళ్లే ఉన్నారని తెలిపారు. వీరికి ఇన్ఫెక్షన్ వేగంగా సోకడమే కాకుండా తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. బ్లడ్ గ్రూప్ ఓ కణాలతో పోల్చినప్పుడు బ్లడ్ గ్రూప్ ఏ కణాలు సార్స్-కోవ్-2 బారిన పడే అవకాశం ఉందని డాక్టర్లు కూడా చెబుతున్నారు.

కరోనా వేరియంట్లు సోకడానికి కూడా వీరికే ఎక్కువ అవకాశముందని అంటున్నారు. ఓ బ్లడ్ గ్రూప్ ఉన్న వారితో పోలిస్తే ఏ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి కరోనా ఇన్ఫెక్షన్ సోకే అవకాశం 20 శాతం ఎక్కువని ఈ అధ్యయనం తెలిపింది. అలా అని ఓ బ్లడ్ గ్రూప్ ఉన్న వారికి వ్యాధి సోకదనేం కాదు. వారికి కూడా వ్యాపిస్తుంది. కాకపోతే ఏ బ్లడ్ గ్రూప్ వారితో పోలిస్తే కాస్త తక్కువ. దీన్ని నివారించేందుకు కరోనా టీకా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# సామాన్యుడి కష్టాలు పట్టించుకోని రాష్ట్ర సర్కార్

**ధరల నియంత్రణపై పట్టింపులేని ప్రభుత్వం**
**కూరగాయలపై ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి**
**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్**



జగిత్యాల - ప్రభాత సూర్యుడు : సామాన్యుల కష్టాలు పట్టించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ ను రానున్న ఎన్నికల్లో గద్దె దించాలని, అందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఆలిండియా మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు శనివారం జగిత్యాలలో కూరగాయల, నిత్యావసర వస్తువుల ధరల పెరుగు దలకు నిరసనగా విజయ లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహారాష్ట్ర కు 6 వందల కార్లల్లో ప్రచారానికి వెళ్ళిరావడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దొరికిన సమయం రాష్టంలోని సామాన్యుల కష్టాలు తెలుసుకోవడానికి తీరికలేకపోవడం బాధాకర మన్నారు. అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిన నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అమాంతం పెరిగి సామా న్యులకు అందు బాటులో లేకుండా పోయాయాని, ఇందుకు ప్రభుత్వం కూరగాయలపై సబ్సిడీ ఇచ్చి రైతులను, వినియోగదారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకో వాలన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 9 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించి పేద, బడుగు, బలహీన వర్గాల వారిని ఆదుకుందని విజయలక్ష్మి గుర్తు చేస్తూ, కేసీఆర్ ప్రభుత్వం పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. నిత్యావసర, కూరగాయల ధరలను ప్రభుత్వం నియంత్రించాలని ఆమే డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు కేసీఆర్ హామీ ఇచ్చిన ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రజల గురించి ఆలోచించే సమయం లేని ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాల సరిత రమేష్ రావు, చిట్ల లత, నాగిరెడ్డి రజిత, లత, రూప, సౌజన్య, నాయకులు మన్సూర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ముంజాల రఘువీర్ గౌడ్, గోలి శేఖర్, రజినీకాంత్, రియాజ్, సంతోష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిల 5వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి

**- కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలి**
**- తెలుగు సంక్షేమ భవన్ ముట్టడించిన బీసీ విద్యార్థులు**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీమును పునరుద్ధించాలని, గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిల 5 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ లు, ఖీఆూ, ఓఖీ, ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిలో భాగంగా వందలాది మంది విద్యార్థులు నేడు తెలుగు సంక్షేమ భవన్ ముట్టడించారు. ఈ ముట్టడికి రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ నాయకత్వం వహించారు. రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, బి.సి నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, సుధాకర్, ఃఅ వెంకట్, భాస్కర్ ప్రజాపతి, మల్లేష్, సాయి గౌడ్, అనిల్, చంద్ర శేఖర్, రమ ముదిరాజు, వంశీ, ప్రజిత్ పాల్గొని ప్రసంగిచారు. ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ ఇంజనీరింగ్/ ఎంబీఏ/ ఎంసీఏ/ పీజీ/ డిగ్రీ/ ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బి.సి. విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. గత 2 సంవత్సరాల ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు వెంటనే చెల్లించాలి. అలాగే ఐఐ.టీ - ఐ.ఐ.ఎం - ఎన్.ఐ.టి తదితర కోర్సులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలి. కాలేజి విద్యార్థులకు సంవత్సరంకు ఆంధ్ర ప్రదేశ్ లో ఇస్తున్న మాదిరిగా 20 వేల స్కాలర్ షిప్ ను మన రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి మంజూరు చేయాల న్నారు. ముట్టడిని ఉద్దేశించి వేముల రామ కృష్ణ ప్రసం గిస్తూ శ్రీ చైతన్య, నారాయణ కాలేజీలు ఎక్కువ ఫీజు లులాగుతు రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారు. బట్టీ చదువులు, బలవంతపు చదువులతో విద్యార్థులను వేధిస్తున్నారు. అందుకే రోజుకొక్కరు చనిపోతున్నారు. రాష్ట్రంలోని 60 శాతం విద్యార్థులు ఈ కాలేజీలలో చదువుచున్నారు. ఈ కాలేజీల వల్ల విద్యావ్యవస్థ భ్రష్ఠు పడుతుంది. వీటిని వెంటనే నిషేధించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను పీల్చి పిప్పి చేస్తూ ఆత్మహత్యలకు దోహధం చేస్తున్న కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలని కోరారు.

# పేదలు, రైతులు రెండు కండ్లుగా కేసిఆర్ పాలన

**- కేసిఆర్ దార్శనికపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారు**
**- తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి**
**- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : పేదలు,రైతులు రెండు కండ్లుగా కేసిఆర్ పాలన సాగుతోందని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజ కవర్గంలో జరుగుతున్న అబివృద్ధికి ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ కు చెందిన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తీగల సంతోష్ అతని అనుచరులు హైదరాబాద్ లో శనివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు..బాల్కొండ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దయతో అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నామని మంత్రి అన్నారు. సాగునీటి రంగంలో వచ్చిన విప్ల వాత్మకమైన మార్పులు, మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన వైద్య సేవలు, బి.టి రోడ్లు, గ్రామాల్లో సి.సి రోడ్లు, సంక్షేమ పథకాలతో బాల్కొండ నియోజకవర్గం సుభిక్షం అయిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా చెప్పారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుతున్నాయని,అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా ఎదిగిందన్నారు. రోజు రోజుకు దేశ వ్యాప్తంగా తెలంగాణ మోడల్ అభివృద్ధి కావాలనే డిమాండ్‌పెరుగుతోందన్నారు. "అబ్ కి బార్ కిసాన్ సర్కార్" అంటూ దేశ మార్పు కోసం బయలుదేరిన కేసిఆర్ గారికి ప్రజల్లోంచి విశేష మద్దతు లభిస్తోందని తెలిపారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల 10 ఏళ్లుగా పాలిస్తున్న బీజేపీ వల్ల పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. కేసిఆర్ గారి నాయకత్వంలో పచ్చగున్న తెలంగాణ మీద బీజేపీ విషం చిమ్ముతుందని, కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఎవరెన్ని సర్కస్ ఫీట్లు వేసిన.. బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయమని తేల్చి చెప్పారు. ఏది ఏమైనా కేసిఆర్ నాయకత్వమే దేశానికి, రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మంత్రి వేముల పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల జడ్పీటిసి బద్దం రవి,ఎంపిపి శివలింగు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలియా, ఉపాధ్యక్షుడు సుభాష్, సుంకెట్ సర్పంచ్ కడారి శ్రీనివాస్,ఉప సర్పంచ్ పృధ్వీ, గ్రామ శాఖ అధ్యక్షుడు కె. పరమేష్,బిఆర్ఎస్ నాయకులు సందీప్,పిట్ల సత్యం,మాజి ఎంపిటిసి నవీన్, కడారి రవి,ఆరిఫ్,సుంకెట్ వార్డు సభ్యుడు ఓంకార్,సొసైటీ వైస్ చైర్మన్ చిరంజీవి,కే.చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో
# రీ ఫండ్ స్కామ్

(మొదటిపేజీ తరువాయి)

జోరు డే బై డే ఇనుమడిస్తోంది. ఢిల్లీ వెళ్ళి కీలక మంతనాలు సాగించిన టీ.కాంగ్రెస్ నాయకత్వం ఇపుడు జులై 2న ఖమ్మంలో జరగబోతున్న సభ కోసం ప్రిపేరవుతోంది. వంద ఎకరాల భూమిలో భారీ బహిరంగ సభ రెండంశాల ప్రాధాన్యంతో జరగబోతోంది. సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తున్న పాదయాత్రను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క జులై రెండున ముగించబోతున్నారు. చాలాకాలంగా ఊరిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జులై రెండున జరిగే సభలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. ఆయనతోపాటు ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పాత గూటికి చేరబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ నేతల్లో ప్రస్తుతం వున్న స్తబ్ధతను తొలగించే చర్యలకు కమలం పార్టీ అధినాయకత్వం సిద్ధమవుతోంది.

# డయాగ్నొస్టిక్స్ పరీక్షలను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : కోండాపుర్ జిల్లా హాస్పిటల్ వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ డయాగ్నొస్టిక్ ద్వారా అందించే 134 పరీక్షలను వర్చువల్ మోడ్ లో మంత్రి హరీశ్ రావు శనివారం ప్రారంభించారు. మంత్రి హరిష్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 8 డయాగ్నిస్టిక్ సేంటర్ లు ,16 రేడియాలజి సేంటర్ లను ప్రారంబించడం జరిగింది. తెలంగాణ డయాగ్నిస్టిక్ ద్వారా ఇప్పటి వరకు యాబై నాలుగు పరిక్షలు చేస్తుంటే ఇక నుంచి నూట యాబై నాలుగు పరిక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. పరిక్ష ఫలితాలను పేషంట్ మైబైల్ లకు డాక్టర్ లకు పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ హస్పిటల్ లలో టిఫా స్కాన్ లు ,టుడికోం రేడియాలజి ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రపంచ వైద్యులు దీనోత్సవం పురస్కరించుకుని వైద్యులకు అయన శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సమయంలో ప్రభుత్వ హస్పిటల్ లలో పని చేస్తున్న వైద్యులు చాలా కష్టపడ్డారు. ప్రభుత్వ వైద్యులు రాష్ట్రాన్ని ఆరోగ్యకరమైన తెలంగాణ మార్చారు. ప్రభుత్వ హస్పిటల్ లను కార్పోరేటర్ హాస్పిటల్ లకు ధీటుగా మారాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు పేద ప్రజలను ప్రభుత్వ హస్పిటల్ లకు తిసుకోరావడానికి కృషి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కేసిఆర్ కిట్, న్యుట్రిషియన్ ఫుడ్ అందించడం జరుగుతుంది. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ హస్పిటల్ లలో ముప్పై శాతం డెలివరి లు అయితే ఇప్పుడు 70శాతం అవుతున్నాయి. పేద ప్రజలకు నిమ్స్ లో అత్యాధునిక వైద్యం అందిస్తున్నామని అన్నారు.

## వైద్యుల దినోత్సవ సంబరాలు



కుత్బుల్లాపూర్ - ప్రభాత సూర్యుడు : వైద్యులు ప్రత్యక్ష దైవమని సేవామూర్తులని సుచిత్ర బ్రాంచ్ నారాయణ స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్ష హాస్పిటల్ కు చెందిన డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ జే .హేమలత మాట్లాడుతూ ప్రతి ఏటా జులై 1న డాక్టర్స్ డే జరుపుతామని విద్యార్థులలో డాక్టర్ అయ్యే ఆకాంక్ష పెంపొందించడానికి ఇలాంటి ప్రోగ్రామ్స్ చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ఏ జిఎం పురుషోత్తం రెడ్డి వైస్ ప్రిన్సిపల్ ప్రతిభ యశోద డీన్ ప్రకాష్ గౌడ్ తదితరులు హాజరనారు.

## సాయి చంద్ కు ఘన నివాళులు



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని 65వ జాతీయ రహదారి పై ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్వర్క్ (ఐ డి జే ఎన్) రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దర్శనం జంగయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నేత, కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతికి శాంతి చేకూరాలని కోరుతూ శుక్రవారం రాత్రి క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ గాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అకాల మరణం రాష్ట్రానికి, టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు. తెలంగాణ సమాజం సాయి చంద్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దుబ్బాక యాదయ్య, నామ ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండె రవీందర్, నాయకులు వంటెద్దు మల్లేష్, గుండె నరసింహ, బొడిగ శ్రీనివాస్ గౌడ్, కంటేకార్ కరుణాకర్, ఎండి అంజాద్ తదితరులు ఉన్నారు.

## తిప్పర్తి ఎస్సై ధర్మా ఓవర్ యాక్షన్



నల్గోండ - ప్రభాత సూర్యుడు : నల్గోండ జిల్లా తిప్పర్తి ఎస్సై ధర్మా సతీష్ అనే యువకుడిని అకారణంగా చితకబాదినట్లు బాధితుడు ఆరోపించాడు. మనస్థాపానికి గురై సతీష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. రాత్రి 10గంటల సమయంలో కిరాణా షాప్ దగ్గర బైక్ రోడ్ మీద ఎందుకు ఆపావంటూ ఎస్సై బూతులు తిట్టాడు. తరువాత స్టేషన్ కి పిలిచి మరోమారు కుటుంబ సభ్యులను బూతులు తిడుతూ దాడి చేశాడని బాధితుని ఆరోపణ.

## గేదెను ఢీకొట్టి నిలిచిపోయిన ఎల్టీటీ ఎక్స్ ప్రెస్



మహబూబాబాద్ - ప్రభాత సూర్యుడు : విశాఖపట్నం నుంచి ముంబై వెళుతున్న లోకమాన్యల తిలక్ ఎక్స్ ప్రెస్ గేదెను ఢీకొట్టి నిలిచిపోయింది. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ శివారు 431/1 మైలురాయి వద్ద రైలు పట్టాల పై గేదె ను ఢీకొంది. ఎయిర్ బ్లాక్ తో రైలు నిలిచిపోయింది. సిబ్బంది మరమ్మతులు చేసారు. ఘటనలో వెనుక స్టేషన్లలో పలు రైళ్లు నిలిచిపోయాయి.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



అబ్దుల్లాపూర్ మెట్- ప్రభాత సూర్యుడు : ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆదిశగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. మాజీ కౌన్సిలర్ గౌని భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మరియు 50 మంది ఇతర కార్యకర్తలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబడుతుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, లెక్కల విట్టల్ రెడ్డి, కళ్లెం ప్రభాకర్ రెడ్డి, గోవర్ధనం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ అవార్డు ఆమె సొంతం

**చిన్న వయసులోనే అవార్డు రావడం హర్షనీయం**
**అభివృద్ధికి మారుపేరు రామగిరి లావణ్య**



కమాన్ పూర్ - ప్రభాత సూర్యుడు : వయసులో చిన్న....పెద్దపెద్ద అవార్డులు ఆమె సొంతం..ఏకంగా అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక కావడం అందుకోవడం హర్షనీయం హర్షనీయం...పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికీ చెందిన గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య న్యూ ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఉమెన్ పార్లమెంటు అవార్డ్ న్యూ ఢిల్లీలో స్రామాట్ హోటల్ అందుకున్నారు .మరియు ప్రపంచ వ్యాప్తంగా 46 దేశాల మహిళలు ఈ అవార్డ్ న్యూ ఢిల్లీలో అందుకున్నారు. మరియు భారత దేశం నుంచి 10 మంది మహిళలు ఈ అవార్డ్ అందుకున్నారు. అందులోనుండి మన తెలంగాణకు చెందిన రామగిరి మండలం మస్త్యాల చెందిన సర్పంచ్ రామగిరి లావణ్య కు రావడం అదృష్టం. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు నాకు ఈ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు .మరియు నేను 46 దేశాల మహిళల తో ఈ అవార్డు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మరియు ప్రపంచ దేశాలలో ముస్త్యాల గ్రామ పేరును నిలబెట్టాననీ అన్నారు మరియు ఈ అవార్డ్ ముస్త్యాల గ్రామ ప్రజలకు అంకితం అని సర్పంచ్ అన్నారు మరియు ప్రపంచ వ్యాప్తంగా 46 దేశాల మహిళలను భారతదేశం నుంచి 10 మంది మహిళలు మొత్తం 56 మంది మహిళలు ఇంటర్ నేషనల్ ఉమెన్ పార్లమెంటు అవార్డ్ అందుకున్నారు అని సర్పంచ్ అన్నారు మరియు వివిధ దేశాల వాళ్ళ చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మరియు ప్రపంచ స్థాయిలో తెలంగాణా నుండి పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామాన్ని చాటి చెప్పానని సర్పంచ్ అన్నారు. లావణ్య కు అవార్డు రావడం మా గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని ముస్త్యాల ప్రజలు ఆనందం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీలకు సర్కారు పెద్దపీట

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



జగిత్యాల - ప్రభాత సూర్యుడు : గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యంకు గురైన బీసీ ల సంక్షేమం కోసం తెలంగాణ సర్కారు పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. శనివారం గాంధీ నగర్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘ ప్రతినిధులు జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం, నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రమిచ్చారు. సానుకూలంగా స్పందించి సాయ పడు తానన్నారు. ఈ సంద˘ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలోనే ఎ ప్రధాని, ముఖ్య మంత్రులు చేయని రీతిలో 12 బీసీ ఆత్మ గౌరవ భవనాలకు కోకాపేట ,ఉప్పల్ భగయత్ లో 87 ఎకరాల భూమి తో పాటు రూ.95 కోట్లు నిధులను మంజూరు చేయడం కేసీఆర్ విజన్ కు నిదర్శనమన్నారు. చేశారన్నారు.టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో అత్యధిక కుటుంబాలకు ఆసరా పెన్షన్లు,కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్,వివిధ సంక్షేమ పథకాలు గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విదంగా అందిస్తున్నారని, పలు కులాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మాణం కు నిధులు మంజూరు చేశారని కొనియాడారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హయాంలో నియోజ కవర్గంలో విద్య,వైద్యం, వ్యవసాయ, విద్యుత్,నీటి పారుదల రంగాల్లో పదేండ్లలో నూరేళ్ళ ప్రగతి కనపడు తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక కువి మర్శలు చేస్తున్నారని, ప్రజలు గమని స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సతీష్ రాజు, కార్యదర్శి బండారి విజయ్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. యాకూబ్,యువజన జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్,కార్యదర్శి పంబాల రాం కుమార్, మహిళా అధ్యక్షురాలు కస్తూరి , శ్రీమంజరి,విద్యార్థి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,మున్సిపల్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్, నాయకులు సమి0డ్ల శ్రీనివాస్,నారాయణ,దేవేందర్,జిల్లా బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాట్లు పూర్తి

ఖమ్మం - ప్రభాత సూర్యుడు :
సిని నటుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, సీనియర్ ఎన్ టిఆర్ విగ్రహ ఆవిష్కరణకు విగ్రహ కమిటీ సభ్యులు చక చక పనులు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని లకారం చెరువు మద్యలో ఎన్టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటుకు సన్నాహాలు జరిగాయి. విగ్రహాన్ని నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. లకారం చెరువు మద్యలో ఎన్టీఆర్ శ్రీకృష్ణుడి అవతారంలో ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎన్.ఆర్.ఐ లు , మంత్రి అజయ్ కుమార్ లు కలసి నిర్ణయం తీసుకున్నారు.

మే నెల 28న ఎన్టిఆర్ శతజయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలని అనుకున్నారు. అప్పటికే విగ్రహం లకారం ట్యాంకు బండ్ వద్దకు వచ్చినప్పటికి కోర్టు వివాదాల వల్ల ప్రతిష్టాపన కార్యక్రమం నిలిచిపోయింది. అయితే శ్రీకృష్ణుడి రూపంలో ఉన్న విగ్రహంను పెట్ట వద్దంటూ యాదవ సంఘాలు, కొన్ని హిందు సంఘాలు కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు విగ్రహ ఆవిష్కరణను నిలిపివేసింది. దీంతో ఎన్ టిఆర్ అభిమానులు , విగ్రహ నిర్మాణ కమిటి మరోస్థలాన్ని చూడాలని నిర్ణయించుకున్నారు. లకారం ట్యాంక్ పక్కనే అనుకుని ఉన్న ప్రవేటు స్థలాన్ని ఆ స్థల యజమాని ఎన్టీఆర్ అభిమాని పెండ్యాల వెంకటేశ్వర రావు దాదాపు కోటిన్నర స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో అక్కడ నిర్మాణ పనులు పూర్తి చేసి విగ్రహ ఆవిష్కరణకు తుది మెరుగులు దిద్దుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఎప్పుడు వస్తే అప్పుడు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని నిర్వాహకులు చెపుతున్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLA-PURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICA-TION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com